www.aksharadarbar.com
బుధవారం 10, ఏప్రిల్ 2024
అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక వరంగల్ | సంచిక :60 | సంపుటి :02 | పేజీలు : 04 | వెల : 05

కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యం

- 21న భువనగిరిలో సభ
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

03

కాంగ్రెస్‌లో కలవరం!

కడియం చేరికతో వరంగల్ లో మారిన పరిణామాలు

మరికొద్ది రోజుల్లో పార్లమెంట్ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడనున్న నేపథ్యంలో వరంగల్ లోక్ సభ నియోజకవర్గం పరిధిలోని కాంగ్రెస్ పార్టీలో చోటుచేసుకుంటున్న పరిణామాలు కలవరం రేపుతున్నాయి. ప్రధానంగా స్టేషన్ ఘనపురం ఎమ్మెల్యే, మాజీ డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి తన కూతురు కడియం కావ్యతో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరిన తర్వాత హస్తం పార్టీలో అనూహ్య పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. సమీకరణలు మారిపోతున్నాయి. పార్టీలో చేరగానే కడియం శ్రీహరి కూతురు కావ్యకు వరంగల్ పార్లమెంటు స్థానం నుంచి తమ పార్టీ అధిష్టానం అభ్యర్థిత్వం కేటాయించడంపై వరంగల్ హస్తం పార్టీలో మొదలైన అసంతృప్తి రోజురోజుకూ పెరుగుతున్నట్లు కనపడుతోంది. కాంగ్రెస్ అభ్యర్థి కావ్య గెలుపునకు పనిచేయడానికి పార్టీ కేడర్ నిరాసక్తత కనబరుస్తుంది. పార్లమెంటు ఎన్నికలకు కేడర్ ను సమాయత్తం చేయడానికి పార్టీ నాయకత్వం నిర్వహిస్తున్న మండల స్థాయి సన్నాహక సమావేశాలకు సైతం కొందరు దూరంగా ఉంటున్నారు. అంతేకాదు ఇటీవల కాలంగా కాంగ్రెస్ పార్టీలో కనపడిన చేరికల జోష్ తాజా పరిణామాలతో తగ్గిపోయింది. ఒక దశలో ఇతర పార్టీల నుంచి తమ పార్టీలో చేరికలను నిరసిస్తూ కాంగ్రెస్ లోని కొందరు గొడవకు కూడా దిగుతున్నారు. ఈ పరిస్థితి ఆయా శాసనసభ నియోజకవర్గంలోని హస్తం పార్టీ నాయకత్వానికి కూడా ఆందోళన కలిగిస్తుంది. ఇదిలా ఉంటే కడియం శ్రీహరి కాంగ్రెస్ పార్టీలోకి చేరిన తర్వాత హస్తం పార్టీలోని ముఖ్య నేతల్లోనూ కొందరు కాంగ్రెస్ అభ్యర్థిని కావ్యకు సహకరించడంపైనా తీవ్ర చర్చ జరుగుతోంది. కడియం చేరికతో పార్టీలో తమ భవిష్యత్తు ఎలా ఉండబోతుందోననే టెన్షన్ కూడా వారిలో చోటు చేసుకున్నట్లు తెలిసింది. ఈ పరిణామాలన్నీ కాంగ్రెస్ అభ్యర్థిని కావ్య విజయావకాశాలపై ప్రభావం చూపే ఛాన్స్ ఉందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. మరోవైపు వరంగల్ లోక్ సభ స్థానం నుంచి తమ అభ్యర్థి గెలుపును కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ప్రతిష్టాత్మకంగా తీసుకుంటుండటం రాజకీయంగా చర్చనీయాంశమైంది. – అక్షర దర్బార్, వరంగల్ ప్రతినిధి

- పార్టీ ముఖ్య నేతల్లోనూ ఆందోళన
- అభ్యర్థి కావ్యకు సహకారంపై సర్వత్రా చర్చ
- గెలుపు కోసం పనిచేసేందుకు కేడర్ నిరాసక్తత
- సన్నాహక సమావేశాలకు సైతం కొందరు దూరం
- హస్తం పార్టీలో చేరికలపైనా ప్రభావం

02

ప్రతి ఇంటికి సరిపడా నీరు

- నీటి ఎద్దడి నివారణకు తగినన్ని నిధులు
- వర్షాకాలం వరకు నీటి సరఫరాపై నిఘా
- వేడిగాలులపై జిల్లా టాస్క్ ఫోర్స్ కమిటీలు
- వీసీలో కలెక్టర్లతో సీఎస్ శాంతకుమారి

04

భూ కబ్జాపై అధికారుల సీరియస్

- తప్పుడు డాక్యుమెంట్లతో రిజిస్ట్రేషన్ చేయడంపై ఆగ్రహం
- కబ్జా స్థలాన్ని సందర్శించిన అధికారులు
- బాధితులతో మాట్లాడి వివరాల సేకరణ
- జిల్లా కలెక్టర్ కు నివేదిక పంపించేందుకు ఏర్పాట్లు
- 'అక్షర దర్బార్' కథనానికి స్పందన

02

భూకబ్జాపై రెవెన్యూ అధికారులు స్పందించారు. వడ్డేపల్లి రెవెన్యూ శివారులో ఆక్రమణకు గురైన 24 గంటల స్థలాన్ని సందర్శించారు. బాధితులతో మాట్లాడి భూకబ్జా వివరాలను తెలుసుకున్నారు. తప్పుడు డాక్యుమెంట్లు సృష్టించి నివేశన స్థలానికి తహసీల్దార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేయించుకోవడం ద్వారా ఆక్రమణదారులు పట్టాదారు పాస్ పుస్తకాన్ని పొందినట్లు గుర్తించారు. ఈ భూకబ్జాపై జిల్లా కలెక్టర్ కు పంపడానికి సమగ్ర నివేదిక రూపొందిస్తున్నారు. హనుమకొండ వడ్డేపల్లిలోని ఓ సర్వే నెంబర్ లో ఇండ్ల నిర్మాణం కోసం కొందరు కొనుగోలు చేసిన ప్లాట్ల స్థలంలో నుంచి రూ.5.80 కోట్ల విలువచేసే 24 గంటల భూమిని కొందరు కబ్జా చేసి తప్పుడు డాక్యుమెంట్లతో రిజిస్ట్రేషన్ చేయించుకుని అక్రమంగా పట్టాదారు పాసుపుస్తకం పొందడంపై ఈనెల 5న 'అక్షర దర్బార్' పత్రికలో కబ్జాదారులు రెచ్చిపోతున్నారని 'భూకబ్జా' శీర్షికన కథనం ప్రచురితమైన విషయం తెలిసిందే. ఈ కథనంపై రెవెన్యూశాఖ అధికారులు స్పందించారు. హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి ఈ అక్రమ వ్యవహారంపై విచారణ జరిపి నివేదిక అందజేయాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. – అక్షర దర్బార్, హనుమకొండ

రూ.5.80 కోట్ల భూమి ఆక్రమణ
- ఉన్నతాధికారులను ఆశ్రయించిన బాధితులు

భూ కబ్జా

రెచ్చిపోతున్న ఆక్రమణ దారులు

05 Apr 2024 - Page 1
https://www.aksharadarbar.com/epaper/clip/798

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక

కాంగ్రెస్‌లో కలవరం!

- కడియం చేరికతో వరంగల్ లో మారిన పరిణామాలు
- పార్టీ ముఖ్య నేతల్లోనూ ఆందోళన
- అభ్యర్థి కావ్యకు సహకారంపై సర్వత్రా చర్చ
- గెలుపు కోసం పనిచేసేందుకు కేడర్ నిరాసక్తత
- సన్నాహక సమావేశాలకు సైతం కొందరు దూరం
- హస్తం పార్టీలో చేరికలపైనా ప్రభావం
- నెల్లుట్ల సమావేశంలో భగ్గుమన్న వర్గ పోరు

అక్షర దర్బార్, వరంగల్ ప్రతినిధి:

మరో కొద్ది రోజుల్లో పార్లమెంట్ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడనున్న నేపథ్యంలో వరంగల్ లోక్ సభ నియోజకవర్గం పరిధిలోని కాంగ్రెస్ పార్టీలో చోటుచేసుకుంటున్న పరిణామాలు కలవరం రేపుతున్నాయి. ప్రధానంగా స్టేషన్ ఘనపురం ఎమ్మెల్యే, మాజీ డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి తన కూతురు కడియం కావ్యతో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరిన తర్వాత హస్తం పార్టీలో అనూహ్య పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. సమీకరణలు మారిపోతున్నాయి. పార్టీలో చేరగానే కడియం శ్రీహరి కూతురు కావ్యకు వరంగల్ పార్లమెంటు స్థానం నుంచి తమ పార్టీ అధిష్టానం అభ్యర్థిత్వం కేటాయించడంపై వరంగల్ హస్తం పార్టీలో మొదలైన అసంతృప్తి రోజురోజుకీ పెరుగుతున్నట్లు కనపడుతుంది. కాంగ్రెస్ అభ్యర్థి కావ్య గెలుపునకు పనిచేయడానికి పార్టీ కేడర్ నిరాసక్తత కనబరుస్తుంది. పార్లమెంటు ఎన్నికలకు కేడర్ ను సమాయత్తం చేయడానికి పార్టీ నాయకత్వం నిర్వహిస్తున్న మండల స్థాయి సన్నాహక సమావేశాలకు సైతం కొందరు దూరంగా ఉంటున్నారు. అంతేకాదు ఇటీవల కాలంగా కాంగ్రెస్ పార్టీలో కనపడిన చేరికల జోష్ తాజా పరిణామాలతో తగ్గిపోయింది. ఒక దశలో ఇతర పార్టీల నుంచి తమ పార్టీలో చేరికలను నిరసిస్తూ కాంగ్రెస్ లోని కొందరు గొడవకు దిగుతున్నారు. ఈ పరిస్థితి ఆయా శాసనసభ నియోజకవర్గంలోని హస్తం పార్టీ నాయకత్వానికి కూడా ఆందోళన కలిగిస్తుంది. ఇదిలా ఉంటే కడియం శ్రీహరి కాంగ్రెస్ పార్టీలోకి చేరిన తర్వాత హస్తం పార్టీలోని ముఖ్య నేతల్లోనూ కొందరు కాంగ్రెస్ అభ్యర్థిని కావ్యకు సహకరించడంపైనా తీవ్ర చర్చ జరుగుతుంది. కడియం చేరికతో పార్టీలో తమ భవిష్యత్తు ఎలా ఉండబోతుందోననే టెన్షన్ కూడా వారిలో చోటు చేసుకున్నట్లు తెలిసింది. ఈ పరిణామాలన్నీ కాంగ్రెస్ అభ్యర్థిని కావ్య విజయ అవకాశాలపై ప్రభావం చూపే ఛాన్స్ ఉందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో వరంగల్ లోక్ సభ స్థానం నుంచి తమ అభ్యర్థి గెలుపును కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ప్రతిష్టాత్మకంగా తీసుకుంటుండటం రాజకీయంగా చర్చనీయాంశమైంది.

ముఖ్య నేతల సహకారంపైనా చర్చ

కడియం కావ్యను వరంగల్ లోక్ సభ అభ్యర్థిగా తమ పార్టీ అధిష్టానం ప్రకటించిన దరిమిలా పీసీసీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరంగల్ పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోని పార్టీ ముఖ్య నేతలతో కొద్ది రోజుల క్రితం సమావేశం నిర్వహించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ వరంగల్ పార్లమెంటు నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి విజయం సాధించాలని, ఇందుకోసం కాంగ్రెస్ లోని ప్రతి ఒక్కరు సమన్వయంతో పని చేయాలని అన్నారు. అంతకు ముందు నుంచే కడియం శ్రీహరి తన కూతురు కావ్యతో వరంగల్ పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోని ముఖ్య నేతలను కలుస్తున్నారు. కావ్య గెలుపుపై చర్చిస్తున్నారు. అయితే కడియం టీడీపీ, బీఆర్ఎస్ లో కీలక వ్యక్తిగా కొనసాగిన సమయంలో ఆయనకు, వరంగల్ పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోని కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతల మధ్య రాజకీయ వైరం నడిచింది. కడియం శ్రీహరి కాంగ్రెస్ లో చేరడం, ఆయన కూతురు కావ్యకు పార్టీ అధిష్టానం అభ్యర్థిత్వం కేటాయించటంతో అప్పట్లో కడియంతో వైరం ఉన్న కాంగ్రెస్ పార్టీలోని ముఖ్య నేతలు ఇపుడు కావ్య గెలుపునకు ఎంతవరకు సహకరిస్తారనే చర్చ తెరపైకి వచ్చింది. ఈ పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో ఏడు అసెంబ్లీ స్థానాలు ఉండగా కడియం శ్రీహరి కాంగ్రెస్ పార్టీలో చేరడంతో ఇప్పుడు అన్ని స్థానాలు హస్తం చేతిలోనే ఉన్నాయి. ఈ నియోజకవర్గాల్లోని ఎమ్మెల్యేల్లో ఎవరెవరు కడియం కావ్య గెలుపు కోసం పార్టీ అధిష్టానం నిర్ణయాన్ని అమలులో పెడతారు అనే అంశంపై హాట్ టాపిక్ నడుస్తుంది. ముఖ్యంగా కడియం శ్రీహరి కాంగ్రెస్ లో చేరిన దృష్ట్యా ముున్ముందు ఆయన పార్టీలో కీలకం కాబోతారనే ప్రచారం నేపథ్యంలో తమ భవిష్యత్తు ఎలా ఉండబోతుందో అనే ఆందోళన కూడా వరంగల్ పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోని కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలను వెంటాడుతున్నట్లు సమాచారం. అంతేకాదు వరంగల్ పార్లమెంటు స్థానం నుంచి కాంగ్రెస్ టికెట్ ఆశించిన పడిన నేతలూ ప్రచారంలో భాగస్వాములు కావడానికి ఆసక్తి చూపడంలేదని సమాచారం.

భగ్గుమంటున్న వర్గ పోరు

కడియం శ్రీహరి చేరికతో కాంగ్రెస్ పార్టీలో వర్గ పోరు కూడా భగ్గుమంటున్నట్లు కనబడుతుంది. ఇది పార్టీలో చేరికల పైన ప్రభావం చూపుతున్నట్లు స్పష్టం అవుతుంది. తాజాగా బుధవారం స్టేషన్ ఘనపురం నియోజకవర్గంలో లింగాల ఘనపురం మండల స్థాయి కాంగ్రెస్ పార్టీ సన్నాక సమావేశం జరిగింది. నెల్లుట్ల గ్రామంలోని భ్రమరాంబ కన్వెన్షన్ హాల్ లో జరిగిన ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల మధ్య గొడవ జరిగింది గొడవ తలెత్తింది. కడియం శ్రీహరి, వరంగల్ పార్లమెంటు స్థానం అభ్యర్థి కావ్య సమక్షంలోనే రసాభాస చోటు చేసుకుంది. లింగాల గణపురం జెడ్పీటీసీ గుడి వంశిధర్ రెడ్డి, మరికొందరు కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ లో చేరడాన్ని వ్యతిరేకిస్తూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు. ఫ్లెక్సీలు చించి వేశారు. చేరికల సమయంలో వర్గాలుగా విడిపోయి వాగ్వాదానికి దిగారు. ఈ క్రమంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి, కాంగ్రెస్ పార్టీ వరంగల్ ఎంపీ అభ్యర్థి కడియం కావ్య సమావేశం నుంచి మధ్యలోనే వెళ్లిపోయారు.

రాజుకుంటున్న అసంతృప్తి

పార్లమెంటు ఎన్నికలకు ఇటీవల షెడ్యూల్ విడుదలైన విషయం తెలిసిందే. ఈనెల18న ఎన్నికల నోటిఫికేషన్ కూడా వెలువడనుంది. అదే రోజు నుంచి నామినేషన్ల దాఖలు పర్వం మొదలుకానుంది. దీంతో ప్రధాన రాజకీయ పార్టీలు ఎన్నికల ప్రచారంలోకి దిగేందుకు కార్యచరణ రూపొందించాయి. ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ ఈనెల 6న తు క్కుగూడలో జన జాతర సభ నిర్వహించడం ద్వారా పా ర్లమెంటు ఎన్నికల శంఖారావం పూరించింది. ఈ నెల 13 నుంచి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఎన్నికల ప్రచారం ప్రారంభిస్తున్నారు. బీజేపీ కూడా ఇప్పటికే ప్రచారంలో తలమునకలైంది. ఈ క్రమంలో కాంగ్రెస్ వరంగల్ పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోని కాంగ్రెస్ లో నెలకొంటున్న పరిస్థితులు రాజకీయంగా ఆసక్తి రేపుతున్నాయి. కడియం శ్రీహరి కావ్య కాంగ్రెస్ పార్టీలో చేరినప్పటి నుంచి హస్తం పార్టీలో అసంతృప్తి రాజుకుంటుంది. కడియం చేరికను వ్యతిరేకించిన పార్టీలోని నేతలు, కేడర్ గాని వరంగల్ పార్లమెంటు నియోజకవర్గం నుంచి తమ పార్టీ అధిష్టానం బరిలో నిలిపిన కావ్య గెలుపు కోసం పని చేయడానికి ముందుకు రావడం లేదు. పార్టీ అధిష్టానం నిర్ణయం శిరసావహిస్తామని పైకి చెప్తున్నప్పటికీ పనిచేయడానికి మాత్రం ఆసక్తి చూపటం లేదు. గతంలో టీడీపీ, బీఆర్ఎస్ పార్టీలు అధికారంలో ఉన్నపుడు రాష్ట్ర మంత్రిగా, డిప్యూటీ సీఎంగా పని చేసిన సమయంలో కడియం శ్రీహరి వల్ల తమకు ఎదురైన అనుభవాలను ఆయా నియోజకవర్గంలోని కాంగ్రెస్ కేడర్ తమ పార్టీ ముఖ్య నేతలకు గుర్తు చేస్తున్నారు. ఈ క్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు, ముఖ్య కార్యకర్తలు గాని పలువురు పార్టీ సన్నాహక సమావేశాలకు హాజరు కావడం లేదు. కొద్దిరోజుల నుంచి ఆయా శాసనసభ నియోజకవర్గంలోని కాంగ్రెస్ నాయకత్వం మండల విస్తృతస్థాయి సన్నాహక సమావేశాలు నిర్వహిస్తుంది. నాయకత్వం ముందుగానే సమాచారం ఇచ్చినా కడియం చేరికతో అసంతృప్తిగా ఉన్న నేతలు, కార్యకర్తలు సన్నాక సమావేశాలకు దూరంగా ఉంటుండటం ప్రస్తుతం క్షేత్రస్థాయిలో చర్చనీయమైంది. ఇదే సమయంలో కడియం కావ్యకు వరంగల్ లోక్ సభ స్థానం నుంచి అభ్యర్థిత్వం కేటాయించటాన్ని వ్యతిరేకిస్తున్న కాంగ్రెస్ లోని మాదిగ నేతలు ఎక్కువ మంది పార్టీ కార్యక్రమాల పట్ల అంటీముట్టన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. ఏదో ఒక రూపంలో తమ నిరసన తెలియజేస్తున్నారు. ఈ పరిస్థితి కాంగ్రెస్ పార్టీలో స్థానిక నాయకత్వాన్ని కలవర పెడుతుంది.

కబ్జా స్థలం పరిశీలన

- తప్పుడు డాక్యుమెంట్లతో రిజిస్ట్రేషన్ చేయడంపై అధికారుల సీరియస్
- బాధితులతో మాట్లాడి వివరాల సేకరణ
- జిల్లా కలెక్టర్ కు పంపడానికి నివేదిక తయారు
- 'అక్షర దర్బార్' కథనం ఎఫెక్ట్

అక్షర దర్బార్, హనుమకొండ: భూకబ్జాపై రెవెన్యూ అధికారులు స్పందించారు. వడ్డేపల్లి రెవెన్యూ శివారులో ఆక్రమణకు గురైన 24 గంటల స్థలాన్ని సందర్శించారు. బాధితులతో మాట్లాడి భూకబ్జా వివరాలను తెలుసుకున్నారు. తప్పుడు డాక్యుమెంట్లు సృష్టించి నివేశన స్థలానికి తహసిల్దార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేయించుకోవడం ద్వారా ఆక్రమణదారులు పట్టాదారు పాస్ పుస్తకాన్ని పొందినట్లు గుర్తించారు. ఈ భూకబ్జాపై జిల్లా కలెక్టర్ కు పంపడానికి సమగ్ర నివేదిక రూపొందిస్తున్నారు. హనుమకొండ వడ్డేపల్లిలోని ఓ సర్వే నెంబర్ లో ఇండ్ల నిర్మాణం కోసం కొందరు కొనుగోలు చేసిన ప్లాట్ల స్థలంలో నుంచి రూ.5.80 కోట్ల విలువచేసే 24 గంటల భూమిని కొందరు కబ్జా చేసి తప్పుడు డాక్యుమెంట్లతో తాసిల్దార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేయించుకుని అక్రమంగా పట్టాదారు పాసుపుస్తకం పొందడంపై ఈనెల 5న 'అక్షర దర్బార్' పత్రికలో కబ్జాదారులు రెచ్చిపోతున్నారని 'భూకబ్జా' శీర్షికన కథనం ప్రచురితమైన విషయం తెలిసిందే. ఈ కథనంపై రెవెన్యూ శాఖ అధికారులు స్పందించారు. హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి ఈ అక్రమ వ్యవహారంపై విచారణ జరిపి నివేదిక అందజేయాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ఈ మేరకు హనుమకొండ తహసిల్దార్ విజయకుమార్ శనివారం వడ్డేపల్లి శివారులో కబ్జాకు గురైన 24 గుంటల భూమిని సందర్శించారు. బాధితులతో మాట్లాడి తప్పుడు డాక్యుమెంట్ల ద్వారా కబ్జాదారులు నివేశన స్థలాన్ని అక్రమంగా తహసిల్దార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేయించుకోవడంతో పాటు పట్టాదారు పాసు పుస్తకాన్ని కూడా పొందిన తీరును తెలుసుకున్నారు. బాధితులు కొనుగోలు చేసిన రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లను, కబ్జాదారులు అక్రమంగా పట్టాదారు పాస్ పుస్తకాన్ని పొందటమే కాకుండా రైతుబంధు పథకం ద్వారా పంట పెట్టుబడి సాయం కూడా తీసుకుంటున్న వైనాన్ని గుర్తించారు. నివేశన స్థలాలకు రెవెన్యూ అధికారులు పట్టాదారు పాస్ పుస్తకం జారీ చేయడం, 24 గుంటల భూమికి రైతుబంధు సహాయం కూడా విడుదల అవుతుండటాన్ని ఉన్నతాధికారులు తీవ్రంగా పరిగణిస్తున్నట్లు తెలిసింది. వడ్డేపల్లి రెవెన్యూ శివారులో 24 గంటల భూమికి తప్పుడు డాక్యుమెంట్ల ద్వారా తహసిల్దార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ జరిగిందని, పట్టాదారు పాసుపుస్తకం జారీ అయిందని రెవెన్యూ అధికారుల విచారణలో తేలినట్లు సమాచారం. ఈ వ్యవహారం జరిగిన తీరుపై రెవెన్యూ అధికారులు నివేదిక తయారు చేస్తున్నట్లు తెలిసింది. త్వరలోనే జిల్లా కలెక్టర్ కు ఈ నివేదికను పంపనున్నట్లు సమాచారం. రిజిస్ట్రేషన్ శాఖకు కూడా ప్రస్తుతం రెవెన్యూ అధికారులు తయారు చేస్తున్న నివేదిక రిజిస్ట్రేషన్ శాఖకూ చేరనుందని తెలిసింది. వ్యవసాయ భూములకు మాత్రమే తహసిల్దార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేయడంతో పాటు పట్టాదారు పాసుపుస్తకాలు జారీ చేయాల్సి ఉండగా నిబంధనలకు విరుద్ధంగా వడ్డేపల్లి శివారులో ఇండ్ల స్థలాలకు పట్టాదారు పాసుపుస్తకం జారీ కావడం ప్రస్తుతం ఉన్నతాధికారుల్లో చర్చనీయమైంది

కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యం

- 21న భువనగిరిలో సభ
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

అక్షర దర్బార్, హైదరాబాద్: భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా పని చేయాలని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి అన్నారు. బుధవారం జూబ్లీహిల్స్ లోని మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి నివాసంలో జరిగిన భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమీక్షా సమావేశానికి సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సమావేశంలో భువనగిరి లోక్సభ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డితో పాటు ప్రభుత్వ విప్, ఆలేరు, ఇబ్రహీంపట్నం, నకిరేకల్, భువనగిరి ఎమ్మెల్యేలు బీర్ల ఐలయ్య, మల్రెడ్డి రంగారెడ్డి, వేముల వీరేశం, కుంభం అనిల్ కుమార్ రెడ్డి, జనగామ అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జీ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి, భువనగిరి లోకసభ స్థానం పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల పార్టీ సమన్వకర్తలు పాల్గొన్నారు. పార్లమెంటు ఎన్నికల్లో భువనగిరి నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపునకు సీఎం రేవంత్ రెడ్డి కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. కాగా, ఈ నెల 21న కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి నామినేషన్, భారీ బహిరంగ సభ ఉంటుందని నియోజకవర్గ ఇన్చార్జీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తెలిపారు. మే మొదటి వారంలో ఉమ్మడి నల్గొండ జిల్లా మిర్యాలగూడ, చౌట్పుల్లో నిర్వహించనున్న భారీ బహిరంగ సభల్లో కాంగ్రెస్ అగ్రనేత ప్రియాంక గాంధీ పాల్గొంటారని తెలిపారు. రాష్ట్రంలో 14 స్థానాల్లో కాంగ్రెస్ గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. మరోవైపు భువనగిరిలో కాంగ్రెస్ అభ్యర్థి చామల గెలుపు బాధ్యత రాజగోపాల్ రెడ్డిదేనని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.

హోమియో మందులు వేస్తున్న సీతక్క

హోమియోపతి వైద్యానికి ప్రజాదరణ

పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క

అక్షర దర్బార్, ములుగు: వ్యాధి మూలాన్ని గుర్తించేది హోమియోపతి వైద్యమని, సూక్ష్మమైన హోమియోపతి గుళికలతో అనితర సాధ్యమైన వ్యాధులను నయం చేయవచ్చని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి సీతక్క అన్నారు. హోమియోపతి వైద్యానికి ఎంతో ప్రజాదరణ ఉందన్నారు. బుధవారం ములుగు జిల్లా కేంద్రంలో హోమియోపతిక్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హోమియోపతి వైద్య ప్రధాత డాక్టర్ శామ్యూల్ హనిమన్ 269వ జయంతిని పురస్కరించుకుని ప్రపంచ హోమియోపతి దినోత్సవాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా మంత్రి సీతక్క హాజరై శామ్యూల్ చిత్రపటానికి పూలమాలేసి నివాళులర్పించారు. అనంతరం హోమియోపతి మందులను ఉచితంగా అందజేశారు. కార్యక్రమంలో హోమియోపతిక్ మెడికల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ పరికిపండ్ల అశోక్, వైద్యులు గుర్రపు శ్రీధర్, గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ రాష్ట్ర నాయకులు కొండ బత్తుల ఈశ్వర్ కుమార్, ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి సహజ, సుంకర సంపత్ కుమార్, బేతి సతీష్, యాకూబీ, రాజేందర్, సునీల్, భారతి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి

మొక్కలను సంరక్షించాలి

- ములుగు కలెక్టర్ ఇలా త్రిపాఠి
- నర్సరీలు, ఎవెన్యూ ప్లాంటేషన్లపై సమీక్ష

అక్షర దర్బార్, ములుగు : నర్సరీ, ఎవెన్యూ ప్లాంటేషన్లలో మొక్కలు ఎండిపోకుండా సంరక్షించాలని ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హల్ లో డీఆర్డీఏ పీడీ శ్రీనివాస్ కుమార్, ఏపీడీ వెంకటనారాయణతో కలిసి కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఏపీవో, ఈసీలతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నర్సరీల్లో మొక్కల పెంపకం పెద్ద ఎత్తున చేపట్టాలని తెలిపారు. జిల్లాలోని అన్ని నర్సరీల్లో జామ, అల్లనేరేడు, అలోవెరా వంటి మొక్కలను పెంచాలని అన్నారు. నర్సరీల్లో కార్మికులకు తాగునీరు, టెంట్ ఏర్పాటు చేయాలని సూచించారు. ఉపాధి కూలీలకు అన్ని మండలాల్లో ఎక్కువ పని దినాలు కల్పించే విధంగా చూడాలన్నారు. బృహత్ పల్లె ప్రకృతి వనాల్లో మొక్కలు చనిపోతే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

గ్రేటర్ పారిశుధ్య కార్మికులకు ఒక్క పూట విధులు

- జీడబ్ల్యూఎంసీ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే
- ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని ఆదేశం

అక్షర దర్బార్, వరంగల్ : గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పారిశుధ్య సిబ్బంది గురువారం నుంచి ఒక్క పూట విధులు నిర్వహిస్తారని బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వేసవిలో ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో కార్మికుల ఆరోగ్య సంరక్షణ దృష్ట్యా ఉదయం 5 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు మాత్రమే విధులు నిర్వహించాలని ఆదేశించినట్లు తెలిపారు. సిబ్బందికి ఓఆర్ఎస్ ప్యాకెట్లను కూడా అందుబాటులో ఉంచాలని ఆరోగ్యాధికారిని ఆదేశించారు.

యువతను కాపాడుకుందాం

వరంగల్ సీపీ అంబర్ కిషోర్ ఝా

వాల్ పోస్టర్లను ఆవిష్కరిస్తున్న సీపీ

అక్షర దర్బార్, హనుమకొండ : యువతను మత్తు పదార్థాలకు బానిస కాకుండా కాపాడుకుందామని వరంగల్పోలీస్కమిషనర్అంబర్ కిషోర్ ఝా అన్నారు. తెలంగాణ రాష్ట్ర యాంటీ నార్కోటిక్బ్యూరో అధ్వర్యంలో గంజాయి, కల్తీ కల్లు వినియోగంతో జరిగే అనర్థాలపై రూపొందించిన వాల్పోస్టర్ను ఆయన బుధవారం పోలీస్ అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ గంజాయి మహమ్మారి యువతను పట్టిపీడుస్తోందని, తద్వారా వారి జీవితాలు విచ్ఛిన్నం కావడంతో పాటు తల్లిదండ్రులు మానసిక క్షోభకు గురవుతున్నారని అన్నారు. గంజాయి నిర్మూలనకు ప్రజలందరు స్వచ్ఛందంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పరిపాలన అదనపు డీసీపీ రవి, ట్రైనీ ఐపీఎ స్నుభం నాగ్, వరంగల్పోలీస్కమిషనరేట్యాంటీ నార్కోటిక్బ్యూరో ఏసీపీ సైదులు, సీసీఆర్బీ ఏసీపీ డేవిడ్, ఇన్ స్పెక్టర్లు సురేష్, గణేష్, శ్రీధర్రావు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలి

భూపాలపల్లి కలెక్టర్ భవేష్ మిశ్రా

అక్షర దర్బార్, మల్హర్ : మల్హర్ మండలంలోని లంబాడీ తండా, అన్సాన్ పల్లి, నాచారం, రుద్రారం గ్రామాల్లో తాగునీటి సమస్య పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా తెలిపారు. బుధవారం మల్హర్ మండలంలో మంచినీటి సమస్య ఉన్న గ్రామాల్లో ఆయన పర్యటించారు. వేసవిలో పెరుగుతున్న ఉష్ణోగ్రతల మూలంగా భూగర్భ జలాలు అడుగంటిపోతున్నాయని, తద్వారా మంచినీటి సమస్య ఏర్పడుతున్నట్లు తెలిపారు. మంచి నీటి సమస్యను వారం రోజుల్లో పూర్తిగా పరిష్కరిస్తామని తెలిపారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి అవినాష్, తహసీల్దార్ రవికుమార్, ఎంపీడీవో శ్యాం సుందర్, గ్రిడ్ డీఈ పరమేశ్వరి, అర్ డబ్ల్యూఎస్ ఏఈ హరిత తదితరులు పాల్గొన్నారు.

వాటర్ ట్యాంకర్ ను పరిశీలిస్తున్న కలెక్టర్ భవేష్ మిశ్రా

'దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి'

అక్షర దర్బార్, పరకాల : విధి నిర్వహణలో ఉన్న పారిశుధ్య సిబ్బందిపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పరకాల మండల, పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షుడు బొమ్మకంటి చంద్రమౌళి డిమాండ్ చేశారు. పరకాల మున్సిపల్ కార్మికురాలు చుక్క కమలపై 20వ వార్డుకు చెందిన శశి, రేఖ అనే మహిళలు దాడి చేయడం హేయమైన చర్యని, నిత్యం ప్రజల కోసం పనిచేసే కార్మికురాలిపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

ప్రతి ఇంటికి సరిపడా నీరు

- నీటి ఎద్దడి నివారణకు తగినన్ని నిధులు
- వర్షాకాలం వరకు నీటి సరఫరాపై నిఘా
- వేడిగాలులపై జిల్లా టాస్క్ ఫోర్స్ కమిటీలు
- వీసీలో కలెక్టర్లతో సీఎస్ శాంతకుమారి

అక్షర దర్బార్, హైదరాబాద్: రాష్ట్రంలో తాగునీటి పరిస్థితి, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు, పాఠశాలల్లో అత్యవసర నిర్వహణ పనులు, వడదెబ్బ నివారణ చర్యల పై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి బుధవారం జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్రంలో తాగునీటి పరిస్థితిని నిశితంగా పరిశీలించి, నిరంతరాయంగా నీటి సరఫరా జరిగేలా అద్భుతమైన టీమ్ వర్క్ చేసినందుకు జిల్లా కలెక్టర్లను ఆమె అభినందించారు. వేసవిలో నీటి ఎద్దడి నివారణకు కలెక్టర్ల వద్ద తగినన్ని నిధులు అందుబాటులో ఉంచామని ఆమె అన్నారు. వర్షాకాలం ప్రారంభమయ్యే వరకు ఇదే విధమైన నిఘా కొనసాగించాలని, ప్రతిరోజూ పరిస్థితిని పర్యవేక్షించాలని ఆమె కలెక్టర్లను కోరారు. ప్రతి ఇంటికి సరిపడా నీటి సరఫరా ఉండేలా మొదటి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. తాగునీటి పరిస్థితిని పర్యవేక్షించేందుకు నియమించిన ప్రత్యేక అధికారులు గ్రామాలను సందర్శించి నీటి సరఫరాలో జరుగుతున్న అంతరాయాల వివరాలను నేరుగా ప్రజల నుండి అడిగి తెలుసుకోవాలని ఆమె సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించినట్లు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి తెలిపారు. ఈ కేంద్రాల్లో తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, దాన్యం శుభ్రపరిచే యంత్రాలు, టార్పాలిన్లు ఏర్పాటు చేశామన్నారు. పాఠశాలల్లో అత్యవసరంగా చేపట్టాల్సిన మరమ్మత్తు పనులపై ఆమె ప్రస్తావిస్తూ. నిధులు కూడా విడుదలయ్యాయని, పనులు ప్రారంభించేందుకు ఎన్నికల సంఘం నుంచి అవసరమైన అనుమతులు కూడా రావడంతో పనులు వేగవంతం చేయాలని కలెక్టర్లను ఆదేశించారు. రాష్ట్రంలో నెలకొన్న వేడిగాలులపై జిల్లా టాస్క్ ఫోర్స్ కమిటీలను ఏర్పాటు చేసి కమ్యూనిటీ హెల్త్ వర్కర్లు, మెడికల్ ఆఫీసర్లు, సూపర్వైజరీ సిబ్బందికి అవగాహన కల్పించామన్నారు. ఆరోగ్య సదుపాయాలను పెంచడంతోపాటు వేడిగాలుల ఎక్కువ గా ఉన్న సమయంలో చేయకూడని పనులు, తీసుకోవాల్సిన జాగ్రత్తల పై ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నామన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో ప్రిన్సిపల్ సెక్రటరీ పీఆర్ అండ్ ఆర్డీ సందీప్ కుమార్ సుల్తానియా, విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బీ వెంకటేశం, సీడీఎంఏ దివ్య, జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్, హెచ్ ఎండబ్ల్యూఎస్ అండ్ ఎస్ బీ ఎండీ సుదర్శన్ రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

మృతుడి కుటుంబానికి ఎమ్మెల్యే దొంతి పరామర్శ

అక్షర దర్బార్, చెనారావుపేట : మండలంలోని జల్లి గ్రామానికి చెందిన సూదిని చంద్రారెడ్డి బుధవారం గుండెపోటుతో మృతి చెందాడు. కాగా, విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గోపాల్ నాయక్, జిల్లా కార్యదర్శి మొగిలి వెంకట్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి మంచాల సదయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దేన రమేష్, మాజీ ఎంపీటీసీ బిళ్ల ఇంద్రసేనా రెడ్డి, చెన్నారెడ్డి, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బండి హరీష్, నియోజకవర్గ ఉపాధ్యక్షులు రూపిక శ్రవణ్ కుమార్, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు బాలు నాయక్, కనక మల్లు, అంబాల రవి, సుమన్, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు

సమావేశంలో పాల్గొన్న ఉన్నతాధికారులు

ఓటు హక్కు వినియోగంపై అవగాహన సమావేశం

నర్సంపేట,అక్షర దర్బార్: నర్సంపేట మండల పరిధిలోని ఆదర్శ పాఠశాలల కమిటీ ఛైర్మన్లు, సభ్యులు, ప్రధానోపాధ్యాయులకు బుధవారం స్వీప్ –2024 కార్యక్రమంలో భాగంగా ఓటు హక్కు వినియోగంపై అవగాహన కార్యక్రమం మండల పరిషత్ కార్యాలయంలో జరిగింది. లోక్ సభ ఎన్నికల నిర్వహణ నేపథ్యంలో నర్సంపేట నియోజక వర్గానికి సంబంధించి స్వీప్ –2024 అవగాహన కార్యక్రమానికి ఉన్నతాధికారులు హాజరై ఓటు ప్రాముఖ్యతను వివరించారు. కొర్ర సారయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో పలువురు ఉన్నతాధికారులు మాట్లాడుతూ ఓటు హక్కు వినియోగాన్ని బాధ్యతగా భావించాలని, పోలింగ్ శాతం పెంచడంలో ఛైర్మన్లు, సభ్యులు ప్రముఖ పాత్ర వహించాలని అన్నారు. కార్యక్రమంలో డీపీఎం సరిత, ఎంపీడీవో శ్రీనివాసరావు, ఎంఈవో రత్నమాల, ఏపీఎం మహేందర్, మండల సమాఖ్య అధ్యక్షురాలు వీణ, సభ్యులు శ్వేత, కవిత, కమిటీ కో–ఆర్డినేటర్లు యాకూబ్, మహేందర్, మణెమ్మ, శోభ తదితరులు పాల్గొన్నారు.

కవిత పిటిషన్ పై విచారణ ఈనెల 26కు వాయిదా

ఇంకా తీహార్ జైల్లోనే కవిత

అక్షర దర్బార్, ఢిల్లీ: ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో అరెస్టై, తిహాడ్ జైలులో జ్యుడీషియల్ రిమాండ్‌లో ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితను ప్రశ్నించేందుకు రౌస్ అవెన్యూ కోర్టు ఈ నెల 5న సీబీఐకి అనుమతి ఇచ్చిన సంగతి తెలిసిందే. అయితే దీనిని సవాల్ చేస్తూ 6న కవిత తరఫు న్యాయవాది న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. సీబీఐ తమకు దరఖాస్తు అందించలేదని కోర్టుకు వివరించారు. కవితను సీబీఐ ప్రశ్నించే అంశంపై విచారణ చేపట్టాలని కోరారు. ఈ పిటిషన్‌పై విచారించిన కోర్టు కవిత వ్యాజ్యంపై జవాబు చెప్పాలని సీబీఐకి నోటీసు లిస్తూ నేటికి వాయిదా వేసింది. బుధవారం మరోసారి ఈ పిటిషన్ పై సీబీఐ ప్రత్యేక కోర్టు విచారించగా కవితను ప్రశ్నించడంపై రిప్లై దాఖలు చేయడం లేదని సీబీఐ కోర్టుకు తెలిపింది. శనివారం రోజే ఆమెను ప్రశ్నించామని వివరించింది. మరోవైపు సీబీఐ కౌంటర్ దాఖలు చేయకపోవడంపై ఆమె తరఫు న్యాయవాది మోహిత్ రావు అభ్యంతరం వ్యక్తం చేశారు. దీనిపై తాము తమ వాదనలు వినిపిస్తామని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. అయితే భవిష్యత్తులో కవితను ప్రశ్నించాల్సి వస్తే, ముందుగానే తమకు సమాచారం ఇవ్వాలని సీబీఐకి చెప్పామని న్యాయమూర్తి కవిత తరఫు న్యాయవాదులకు సూచించారు. ఈ మేరకు తదుపరి విచారణ ఈ నెల 26 మధ్యాహ్నం 12 గంటలకు వాయిదా వేశారు.

చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఏసీపీ కిషోర్ కుమార్

సీఐ రవిరాజు ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు..

అక్షర దర్బార్, పరకాల : పరకాల బస్టాండ్ ఆవరణలో పరకాల పోలీస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని బుధవారం ఏసీపీ కిషోర్ కుమార్ ప్రారంభించారు. వేసవిలో ప్రజలు వడదెబ్బకు గురికాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. చలివేంద్రాన్ని ఏర్పాటు చేసిన పరకాల సీఐ రవిరాజును ఏసీపీ అభినందించారు. కార్యక్రమంలో ఎస్సై రమేష్, హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్, కానిస్టేబుల్ దేవేందర్, రవీందర్ పాల్గొన్నారు.

ఘోర రోడ్డు ప్రమాదం

కారు, బైక్ ఢీ : ఇద్దరు మృతి

అక్షర దర్బార్, హనుమకొండ : హనుమకొండలో వడ్డేపల్లి క్రాస్ రోడ్డు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు మరణించారు. ఈ విషాద ఘటన బుధవారం తెల్లవారుజామున జరిగింది. వివరాల్లోకి వెళ్తే.. కాజీపేట నుంచి హనుమకొండ వైపు బైక్ పై వస్తున్న ఇద్దరు వ్యక్తులు రెవెన్యూ కాలనీ నుంచి వడ్డేపల్లి వైపు వెళుతున్న కారును ఢీకొని కింద పడిపోయారు. ఈ ప్రమాదంలో ఒకరు అక్కడికక్కడే మృతి చెందగా, మరో వ్యక్తి ఆస్పత్రికి తరలిస్తుండగా మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. మృతులను కాజీపేటకు చెందిన సయ్యద్ వహీద్, అశ్రఫ్ గా గుర్తించారు. ఈ ఘటనపై సుబేదారి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నిరుపేద మైనార్టీలకు నిత్యావసర సరుకులు పంపిణీ..

అక్షర దర్బార్, పుప్పాలగుట్ట : వరంగల్ నగరంలో 36వ డివిజన్ పరిధిలోని చింతల్, చంద్రవదన కాలనీ, ఆర్ఎస్ నగర్, పుప్పాలగుట్ట, ఏసీరెడ్డి ప్రాంతాల్లో నిరుపేద మైనార్టీ కుటుంబాలకు రంజాన్ పండుగ సందర్భంగా బుధవారం సామాజిక వేత్త, సుస్మిత గార్డెన్ యజమాని ఎల్.శ్రీనివాస్ పదకొండు రకాల నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. మొత్తం 120 కుటుంబాలకు రూ.680 విలువ చేసే సరుకులను ఆయన వారి ఇంటికి వెళ్లి అందజేశారు.

సరుకులను అందజేస్తున్న సామాజికవేత్త శ్రీనివాస్